తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

17 నవంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 154

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు

తరంగాలు హైదరాబాద్,

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. -మిగతా 2 లో



## మూసీ బాధితులకు బీజేపీ అండ

### బాధితులతో కలసి నిద్రపోతున్నా: కిషన్ రెడ్డి

హైదరాబాద్,

మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భాజపా తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం బాధిత ప్రాంతాల్లో వారితో కలిసి -మిగతా 2 లో



## మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో

- -ఇక్కడ సొమ్మంత ఢిల్లీకి దోచిపెడుతున్న సీఎం రేవంత్
- -తుమ్మితే ఊడిముక్కు సీఎం రేవంత్ పదవి

హైదరాబాద్,

హైదరాబాద్ : మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు -మిగతా 2 లో

# ఉగ్రవాదులు భారత్ ను భయపెట్టలేరు



- బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత
- ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది
- ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం
- భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
- పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని

తరంగాలు న్యూఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ -మిగతా 2 లో



## ప్రధానికి మతి పోయిందేమో..

- -మేం ఏది మాట్లాడితే ఆయన అదే చెప్తున్నారు
- - మహారాష్ట్ర సభలో మోడీపై రాహుల్ విసుర్లు

ముంబయి

ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ లాగానే ప్రధానికీ మతిపోయిందని అన్నారు. ఈ మధ్య మేం ఏది మాట్లాడితే మోడీ కూడా అదే మాట్లాడుతున్నారనీ, బహుశా ఆయనకు జ్ఞాపకశక్తి నశించి -మిగతా 2 లో



## దేశ రాజకీయాల్లో తెలుగుదేశం ఎప్పుడూ ముందే

- వాజ్‌పేయ్ పునాదులు వేస్తే..మోడీ బలోపేతం చేశారు
- ఆర్థికంగా బలమైన దిశగా భారత్ పయనం
- భారత యువతకు ప్రపంచాన్ని శాసించే శక్తి
- హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో బాబు

తరంగాలు న్యూఢిల్లీ,

తెలుగుదేశం పార్టీ తొలి నుంచీ దేశ రాజీయాల్లో కీలక పాత్ర పోషించిందని ఎపి సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. భాజపాకి వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు. మోదీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతోందని, రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుందని అన్నారు. నరేంద్రమోదీ మా నాయకుడు. ఆయన నేతృత్వంలోనే ముందుకు వెళ్తాం. హరియాణా -మిగతా 2 లో



## విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

- రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?
- ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం దుర్మార్గం
- ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

తరంగాలు హైదరాబాద్,

ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ.. ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ -మిగతా 2 లో

## మహా ప్రచారంలో..

# తెలంగాణ పథకాలు



- శిండే.. అజిత్ పవార్ లు గుజరాత్ గులాంలుగా మారారు
- ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు కాలరాసారు
- తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

తరంగాలు చంద్రాపూర్,

శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత -మిగతా 2 లో

జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

(మొదటి తరువాయి)

మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని ౨ఊజ సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

# ఉగ్రవాదులు భారత్‌ను భయపెట్టలేరు

(మొదటి తరువాయి)

విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ



నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

# మహా ప్రచారంలో తెలంగాణ పథకాలు

(మొదటి తరువాయి)

బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు%ా% హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ




పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు.

# కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

## డీఎన్ఏ పరీక్ష చేయించుకుంటే మంచిది
## మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు

వరంగల్,

కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ...డీఎన్ఏ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి



మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

# మూసీ బాధితులకు బీజేపీ అండ

(మొదటి తరువాయి)

నిద్రపోతున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతమైన అంబర్‌పేట తులసీనగర్‌లో బాధిత కుటుంబాలతో కలిసి రాత్రి బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఎప్పుడు బుల్డోజర్‌తో ఇల్లు కూలగొడతారో అనే భయంతో ప్రజలున్నారని చెప్పారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే భాజపా అనేక బస్తీల్లో రాత్రి బస చేస్తుందన్నారు. మూసీ బాధితుల బాధ్యత తమ పార్టీ తీసుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు.

# ప్రధానికి మతి పోయిందేమో..

(మొదటి తరువాయి)

ఉంటుందని రాహుల్ తెలిపారు. "ఇటీవల మోడీ స్పీచ్ విన్నట్టు నా చెల్లి నాతో చెప్పింది. ఈ మధ్యన మేమేం మాట్లాడినా ఆయనా అదే చెప్తున్నారని తెలిపింది. బహుశా ఆయనకు మెమొరీ లాస్ అయిందేమో. జో బైడెన్ సైతం జెలెన్ స్కీ వస్తే రష్యా ప్రెసిడెంట్ పుతిన్ వచ్చినట్టు చెప్పారు. ఆయనలాగే మన ప్రధానికి కూడా మతి పోయిందేమో" అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార సభలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

# విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

(మొదటి తరువాయి)

సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు బండి సంజయ్.

# దేశ రాజకీయాల్లో తెలుగుదేశం ఎప్పుడూ ముందే

(మొదటి తరువాయి)

సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోదీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. దిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మన దేశంలో కూడా మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్‌మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం ఒక ప్రణాళికాబద్ధంగా అమల్లోకి తీసుకువస్తే.. 30-40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పని చేసి దేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు భారత్‌కి వచ్చి పరిపాలించిన తరహాలో మనం కూడా ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలుతాం. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించి... కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలని చెబుతున్నా. మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి జరగాలి.. దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒకటో తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తితో పాటు.. ఎన్డీఏ కూటమిపై జనానికి భరోసా కలిగింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని మేం ముందుగానే ఊహించాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లు.. 93 శాతం సీట్లు కూటమికి ప్రజలు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. జాతీయ స్థాయిలో కూడా భాజపాకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

# 500 రూపాయల బోనస్ తో నిజమైన రైతుకు లబ్ధి





**-బోనస్ వల్ల రైతుకు ఒక ఎకరాకు దాదాపు పదివేల రూపాయల లబ్ధి**

**-రైతులు దళారులను నమ్మవద్దు**

**-మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

**కేసముద్రం, నవంబర్ 16, (తరంగాలు):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని,వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని, 500 రూపాయల బోనస్ తో నిజమైన రైతుకు ఒక ఎకరాకు దాదాపు పదివేల రూపాయల వరకు లబ్ధి చేకూరుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఉన్నారు.ప్రాథమిక వ్యవసాయ సంఘం ధన్నసరి ఆధ్వర్యంలో ధన్న సరి ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు మర్రి రంగారావు అధ్యక్షతన పెనుగొండలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం,కేసముద్రం మండలంలో 10 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టుగా వారు తెలిపారు.సాధారణ పరిధాన్యానికి క్వింటాల్కు కనీసం మద్దతు ధర రూపాయలు 2300 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని అదేవిధంగా సన్నవ రకం వరి ధాన్యానికి 2,320 తో పాటుగా 500 బోనస్ తో కలుపుకొని,రూపాయలు 2,820 చేసినందున ప్రతి రైతు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని వారు తెలిపారు.కావున రైతు సోదరులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు మాత్రమే ధాన్యం విక్రయించాలని వారు కోరారు.అదేవిధంగా రైతు సోదరులు ధాన్యం కొనుగోలు సెంటర్కు ధాన్యం తీసుకొచ్చేముందు,వారి ధాన్యానికి వారి పంట క్షేత్రాల వద్దనే ఆరబోసుకొని మట్టి పెల్లలు,చెత్తా చెదారం లేకుండా 17% లోపు తేమ వచ్చేటట్టుగా చూసుకొని,కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని వారు సూచించారు.ఈ వాన కాలంలో దాదాపు 95% రైతులు సన్న ధాన్యాన్ని సాగు చేశారని,తద్వారా ఎక్కువ మంది రైతులకు 500 రూపాయల బోనస్ పొందడం ఆనందంగా ఉందని తెలిపారు.రైతులు వర్షాకాలం సీజన్ కాబట్టి,ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ సీట్లు, గన్ని బ్యాగులు తగినన్ని అందుబాటులో ఉంచాలని వారు కోరారు.ప్రతిరోజు సెంటర్ ఇంచార్జి,అరైవల్ రిజిష్టర్ ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని,ప్రతిరోజు తేమశాతాన్ని చెక్ చేసి,రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కార్యక్రమాన్ని చేపట్టాలని వారు కోరారు.ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలగకుండా, ట్రాన్స్పోర్టేషన్ చేయాలని వారు తెలిపారు.కేసముద్రం మండలంలో ఈ సంవత్సరం వారాకాలం సీజన్లో 11,914 ఎకరాల వరి సాగు విస్తీర్ణం జరిగిందని,సన్న రకం 11,474 ఎకరాలు 440 ఎకరాలలో సాగు అయినట్లుగా తెలిపారు.మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ, మరి నాణ్యత ప్రమాణాల మీద,రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా,రైతులను ఉద్దేశించి,ధనసరి సొసైటీ అధ్యక్షులు మర్రి రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కేసముద్రం గంటా సంజీవరెడ్డి మరియు,పి ఎస్ దన్నసరి వైస్ ప్రెసిడెంట్ అల్లం నాగేశ్వరరావు, కేసముద్రం సహకార సంఘం ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి , పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో, కేసముద్రం డిప్యూటీ తాసిల్దార్ ఎర్రయ్య,మండల వ్యవసాయ బి.వెంకన్న,జిల్లా సహకార సంఘం అధికారి అజయ్, పిఎసిఎస్ సీఈవో మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు దయాకర్, ముదిగిరి సాంబయ్య, డైరెక్టర్లు అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,తాళ్లపల్లి అశోక్,సొసైటీ డైరెక్టర్లు,ఆయా గ్రామాల రైతు సోదరులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 21 ఏళ్లకే యువతకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలి

**-టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**




**వరంగల్ ప్రతినిధి, నవంబర్16(తరంగాలు):** రానున్న యువతరం రాజకీయాల్లో రాణించాలంటే ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి 25 ఏళ్ల నిబంధనను 21 ఏండ్లకు సవరించాలని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.18 ఏళ్లకే ఓటు హక్కు,21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ లు అవుతున్నప్పుడు ప్రజాప్రతినిధులు కావడానికి 25 ఏళ్లు ఎందుకని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రానున్న పార్లమెంటు సమావేశాల్లో యువతకు ఎమ్మెల్యేగా 21 ఏళ్లకే పోటీ చేసే అవకాశం కల్పించేలా భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవచూపాలని వెంకటరమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన మాదిగల ఐక్య సంక్షేమ సంఘం నేతలు



**వర్ధన్నపేట,నవంబర్ 16(తరంగాలు):** వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్ ను మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో ఇటీవలే పురపాలక సంఘం కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుదీర్ కుమార్ ను మాస్ నాయకులు మిద్దెపాక రవీందర్,జన్ను రాములు,మారేపల్లి ఎల్లయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరారు.

## అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్





**కేసముద్రం,నవంబర్ 16, (తరంగాలు):** కేసముద్రం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి వారి ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ అనంతరం కేసముద్రం మండల ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులతో సుభిక్షంగా వర్ధిల్లాలని వారికి ఇలాంటి కష్టాల రాకుండా స్వామి వారు చూడాలని కోరారు.కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డా!! అల్లం రామ నాగేశ్వర్ రావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కురెల్లి సతీష్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,యూత్ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, మైనార్టీ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,పెరుమాండ్ల ఏళ్ల గౌడ్,తరాల సుధాకర్, ఎండీ తజోద్దీన్, ఎండీ నవాజ్ అహ్మద్, బాదవత్ శంకర్,బదవత్ సుమన్,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి, బేలియ నాయక్, నరేటి కొమరయ్య, బానోత్ నరేష్,బోడా విక్కి,పిల్లి రమేష్,రామచందర్, సట్ల అజయ్ బాధ్య, అరుణ్,అభి,యశ్వంత్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శ,ఆర్థిక సహాయం



**రాయపర్తి,నవంబర్ 16(తరంగాలు):** రాయపర్తి మండలం మైలారం గ్రామం చక్రు తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బాధవత్ బిచ్యనాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థికసహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గుగులోతు భోజ్య నాయక్, శ్రీను నాయక్,తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**జఫర్గడ్ నవంబర్16(తరంగాలు):** మండలం లోని సాగరం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు వ్యాది నివారణ టీకాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంను ఉప్పుగల్ పశు వైద్య ధికారి డా . కాకుమాను శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ విర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు ఉప్పుగల్ పశువైద్యాధికారి కాకుమాను శ్రీనాథ్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ శిబిరంలో 86పశువులు రాగా 26 ఎదుకు రాని 23 దూడలకు నట్టల నివారణ మందులు 46గెదేలకు కృత్రిమ గర్భధారణ 24గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. గలికుంటూ వ్యాది నివారణ టీకాలు పశువులకు వేయనైనది శిబిరంలో వి.ఏ.కొండేటి. కుమార్ , గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు కత్తుల లచ్చయ్య , చిలువేరు నగేష్, మల్లేపాక సంపత్ ,సూదగోని గోపాల్ గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## మల్లిఖార్జున స్వామి ఆలయంలో మాస సంక్రమణ



**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్16 (తరంగాలు):** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానములో శనివారం మాససంక్రమణ సందర్భంగా శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్ర హెూమం,శ్రీ గొల్లకేతమ్మ, బలిజ మేడాలమ్మ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వాహక అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ శర్మ,వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ,అర్చకులు పాతర్లపాటి నరేష్ శర్మ,నందనం భాను ప్రసాద్ శర్మ,సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ''రెడ్డిస్ హెల్పింగ్ హాండ్స్''



**రఘునాథపల్లి, నవంబర్16,(తరంగాలు)** రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామానికి సపాయిగా రెండు దశాబ్దాలకు పైగా సెలవందించి ఇటివలే మృతి చెందిన కొయ్యడ.అబ్బాసాయిలు(90) కి అదే గ్రామానికి చెందిన రెడ్డిస్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ సోసైటి-వెల్ది తరుపున 10000/-రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ కొయ్యడ.మల్లేష్, రెడ్డిస్ హెల్పింగ్ హాండ్స్ (అధ్యక్షులు) పెండ్లి.చంద్రశేఖర్ రెడ్డి, (కోశాధికారి) పెండ్లి.రంజిత్ రెడ్డి (ఉపాధ్యక్షులు) పెంతల.సందీప్ రెడ్డి, (సభ్యులు) కుమార్, మరియు దర్శనాల.రవి, కొయ్యడ.స్వామి,కొయ్యడ.శివయ్య, యాదగిరి, గుర్రాల.ఎల్లయ్య, సింగపురం.అఖిల్ పాల్గొన్నారు...

## పిడిఎస్ ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**కేసముద్రం,నవంబర్ 16, (తరంగాలు):** కేసముద్రం మండలం నికి చెందిన బనిశెట్టి విజయ వెంకటేష్ పెళ్లిరోజు పురస్కరించుకొని దుప్పట్ల పంపిణీ శనివారం రాత్రి యాచకులకు నిరుపేదలకు అందజేశారు ఈ కార్యక్రమంలో పసునూరి జాకోబ్ మాట్లాడుతూ పెళ్లిరోజు లు పుట్టినరోజులు పురస్కరించుకొని ఈ విధంగా నిరుపేదలకు యాచకులకు సహాయం చేయడం ఆశీర్వాదకరమని ప్రతి ఒక్కరిని ఈ రీతిగా సేవా కార్యక్రమాలు చేయాలని ఈ యువత ముఖ్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని మిమ్మల్ని చూసి మరికొందరు ముందుకు వస్తారని యువతకు పిలుపునిచ్చారు, నిర్వాహకులు బనిశెట్టి విజయ వెంకటేష్ మాట్లాడుతూ దేవుని దయ ప్రజల దీవెనలు మాకు కావాలని భవిష్యత్తు లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# వరల్డ్ కప్ కరెటే పోటీల్లో అండర్ 17 గోల్డ్ మెడల్ సాధించిన షేక్ నసిర్



**కేసముద్రం,నవంబర్ 16, (తరంగాలు):** మహబూబాబాద్ జిల్లా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన షేక్ నసిర్ గోవా లో జరిగిన వరల్డ్ కప్ కరాటే చాంపియన్షిప్ లో అండర్ 17 ఇయర్స్ విభాగం లో భారత్ దేశం తరఫున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు,ఇతను గోల్డ్ మెడల్ సాధించడం పట్ల స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం చేసారు, నసీర్ గోల్డ్ సాధించడం తమ మైనారిటీ స్కూల్ కి మరియు మహబూబాబాద్ జిల్లా కే కాక యావత్ తెలంగాణ కే గర్వకారణం గా పేర్కొన్నారు,భారత్ కి ప్రాతినిధ్యం వహించి గోల్డ్ ను సాధించిన నసీర్ కు మంచి భవిష్యత్తు ఉందని అతను స్పోర్ట్స్ కోటా లో తప్పక ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. ఇ కార్యక్రమం లో స్కూల్ పి ఈ టి, ఎండి నసీరుద్దీన్ ,కోచ్ మరియు స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# రెండు ప్రభుత్వ కొలువులు సాధించిన వర్ధన్నపేట యువకుడు

**-పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్ చేస్తూ గ్రూప్ 4 ఫలితాల్లో ఉద్యోగం**

**-జంబారపు అజయ్ కి పట్టణ ప్రజల అభినందనలు**



**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్16 (తరంగాలు):** నేటి పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటేనే ఎంతో కష్టతరమైన రోజుల్లో వర్ధన్నపేట పట్టణానికి చెందిన జంబారపు అజయ్ కానిస్టేబుల్ ఉద్యోగంతో పాటు గ్రూప్ 4 ఉద్యోగం సాధించి అందరిని ఆశ్చర్యపరిచాడు.వర్ధన్నపేట పట్టణానికి చెందిన జంబారపు శ్రీనివాస్-కవిత దంపతుల పెద్ద కుమారుడు అజయ్ ఇటీవలే విడుదలైన గ్రూప్ 4 ఫలితాల్లో కమర్షియల్ టాక్స్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు.అంతకు ముందు జరిగిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించాడు.బాల్యం నుండే చదువులో చాలా చురుగ్గా ఉండే అజయ్ వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ అరబిందో పాఠశాలలో ప్రాథమిక విద్య నుండి 10వ తరగతి వరకు చదివి,పదవ తరగతిలో పాఠశాలలో టాపర్ గా నిలిచి తన ప్రతిభను చాటాడు.ఇక ఇంటర్మీడియట్ హన్మకొండలోని ఓ ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేసి,డిగ్రీ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో సీటు సాధించి వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు.పై చదువుల నిమిత్తం హైద్రాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో సీటు కోసం జరిగిన ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో సీటు సాధించి పీజీ చేస్తూనే ప్రభుత్వం ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యాడు.చిన్నప్పటి నుండి ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపన పట్టుదలతో ఉన్న అజయ్ అందుకు తగ్గట్టుగానే కోచింగ్ తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతూ వచ్చాడు.తన చదువుకు తగ్గట్టు రెండు ప్రభుత్వ కొలువులు సాధించి ఔరా అనిపించాడు. తండ్రి కుల వృత్తి అయిన మంగలి వృత్తి చేస్తూ,తల్లి కూలీ పనులకు వెళ్తూ ఇద్దరు కుమారులు ఉన్నతంగా ఎదగాలని తపిస్తూ వారిని బాగా చదివించారు.వాళ్ళ ఆశలు నెరవేర్చే విధంగా పెద్ద కుమారుడు రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల అజయ్ తల్లిదండ్రుల ఆనందాలకు అవధులు లేకుండా పోయింది.తమ పట్టణానికి చెందిన యువకుడు ప్రభుత్వ ఉద్యోగం రావడం పట్ల అజయ్ స్నేహితులతో పాటు పట్టణ ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేశారు.ప్రస్తుతం పోలీస్ ట్రైనింగ్ క్యాంప్ లో కానిస్టేబుల్ ట్రైనింగ్ లో ఉన్నాడు.

# రాజయ్య పై ఆరోపణలు మాని అభివృద్ధి పై దృష్టి పెట్టండి

**రఘునాథపల్లి నవంబర్16, (తరంగాలు):** మాజీ ఎమ్మెల్యే రాజయ్య పై ఆరోపణలు చేయడం మానుకొని నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం పై దృష్టి సారించాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వై కుమార్ గౌడ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సవాల్ విసిరారు.మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్న తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీలో గెలిచి తల్లి రొమ్మును కోసిన చందంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటని అన్నారు.కడియం శ్రీహరి మేధావని అందరూ అంటారు మేధావి ఏ పార్టీలో ఉన్న అభివృద్ధి చేసే వీలుంటుంది కానీ కడియం శ్రీహరి తన సొంత ప్రయోజనాల కోసం పార్టీని విడాడని ఎద్దేవా చేశారు. దేవాదుల సృష్టికర్త అని చెప్పుకుంటున్న కడియం రిజర్వాయర్ ల అభివృద్ధి




కి చేసింది ఏమీ లేదని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలోనే రిజర్వాయర్లు ఏర్పాటు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు గడుస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటి అమలకు నోసుకోలేదని అన్నారు.కాంగ్రెస్ పాలనపై ఇప్పటికే ప్రజలు విసుగెత్తి పోయారని మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు.టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య అభివృద్ధి చేశాడని గుర్తు చేశాడు. అభివృద్ధి ప్రదాత రాజయ్య పై కడియం శ్రీహరి చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ముష్పట్ల విజయ్, మాజీ డైరెక్టర్ మండల అధికార ప్రతినిధి నూనె ముంతల యాకస్వామి, నాయకులు ముక్క పరుశరాములు,బండి కుమార్ గౌడ్, జీడి కంటి నాగరాజ్, బాలరాజ్ తిప్పారపు బాబురావు,నునావత్ కుమార్, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# తాలు,తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట ఆర్సీ,నవంబర్16 (తరంగాలు):** తాలు,తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అధికారులను,మిల్లర్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశించారు.శనివారం నర్సంపేట పట్టణంలోని మార్కెట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై అధికారులు మిల్లర్లతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట పూర్తిగా పండిన తర్వాతనే వరి కోతలు చేయాలని రైతులకు సూచించారు.కొనుగోలు కేంద్రాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. రైతులు, మిల్లర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో అధికారులు పర్యవేక్షణ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని మిల్లర్లు, ఐకెపి సెంటర్లు రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సందర్భంలో మిల్లర్లకు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.

# ఎదుగుదలను ఓర్వలేకే తప్పుడు ప్రకటనలు...

**-ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం..**

**-ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాళేశ్వరపు నర్సయ్య...**

**తరంగాలు/శాయంపేట,** శాయంపేట ప్రెస్ క్లబ్ లో అక్రమాలు జరిగాయని, భూ సమస్యలు పరిష్కరిస్తానని, దసరా పండుగ సందర్భంగా అధికారులను ఒత్తిడి చేసినట్లుగా వచ్చిన ఆరోపణలను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సయ్య తీవ్రంగా ఖండించారు. ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్ (ఆంధ్రప్రభ) చేసిన ఆరోపణలను నిరూపించాలని అన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తామని 22 మంది సభ్యుల అభిప్రాయం మేరకు ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. తదనంతరం ఓ విలేఖరి ప్రెస్ క్లబ్ కుర్చీలను తీసుకెళ్లడం, మరొక విలేఖరి ప్రెస్ క్లబ్ పేరుతో డబ్బులను వసూలు చేయడం ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చిన ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. ఈ విషయాల మీద ప్రశ్నిస్తే కొంతమంది విలేకరులు



నాపైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నా యొక్క ఎదుగుదలను ఓర్వలేక కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను జిల్లా స్థాయి నాయకులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. జర్నలిజానికి మచ్చ తెచ్చే విధంగా కొంతమంది విలేకరి మిత్రులు జర్నలిజాన్ని అబాసు పాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. అధ్యక్షుడి హోదాలో ఉన్న నేను ఏమైనా తప్పులు చేస్తే 22 మంది సభ్యులను సమావేశ పరిచి తప్పులను నిరూపణ చేసి వాటి ఆధారంగా అధ్యక్షున్ని తొలగించాలే తప్ప ఏక వాక్య తీర్మానంతో కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం సబబు కాదని అన్నారు. మండల ప్రజలు, అధికారులు గమనిస్తున్నారని అన్నారు. వారు చేసిన ఆరోపణలను నిరూపించాలని లేనియెడల బహిరంగ క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. లేదంటే వారి పైన పరువు నష్టం దావా వేయడం జరుగుతుందని తెలిపారు. చిల్లర మాటలు మానుకోవాలని జర్నలిజం వృత్తిని అగౌరవపరచడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను చర్చించడానికి జిల్లాస్థాయి నాయకులు త్వరలో రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వారి సమక్షంలోనే ఎవరు తప్పు చేశారనేది తేలిపోతుందని అన్నారు. ఈ సమావేశంలో గన్ను సంతోష్ కుమార్, చల్ల రాజిరెడ్డి, నాగభూషణం, గిరాబోయిన రాజు, కోడిమాల రాజేందర్, బంక ప్రవీణ్, బుచ్చిబాబు, జక్కుల కృష్ణ, మల్లికార్జున్, ఉప్పు నర్సయ్య, బలిజె వేణు, తుడుం రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులను సన్మానించిన డాక్టర్ జాడి రాజు



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్16 (తరంగాలు)** జాతీయ పాత్రికేయుల దినోత్సవం పురస్కరించుకొని సామాజిక కార్యకర్త మానవతావాది డాక్టర్ జాడి రాజు ఆధ్వర్యంలో శనివారం నందిపాడు రోడ్లో గల వారి క్లినిక్ నందు మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులైన ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్, అన్వేష్ పత్రిక ఎడిటర్ అన్న పోయిన మట్టయ్య,పయిలం పత్రిక ఎడిటర్ పేర్ల వెంకటయ్య,సీనియర్ పాత్రికేయులు నూకల వెంకటరెడ్డిని,అలుగుబెల్లి వెంకట్ లను శాలువాతో సన్మానించి విలేకరులకు వజ్రాయుధం అయినటువంటి పెన్నులు నోటుబుక్సులను అందజేసి అనంతరం జాతీయ పాత్రికేయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్నటువంటి పాత్రికేయ రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్న పాత్రికేయులు అందరూ సామాజిక బాధ్యతగా విద్యా, వైద్య,ఆరోగ్య,సామాజిక రాజకీయ రంగాలలో ప్రత్యేకమైనటువంటి కృషి చేయాలని కోరారు.ప్రజల యొక్క మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు పనిచేయాలని సూచించారు. మెరుగైన సమాజం కోసం పాటుపడాలని కోరారు.

# ఆరోగ్య శ్రీ ఒక బంగారు పథకం

**-ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తల్లాడ మండలం పరిధిలోని 60 సీఎంఆర్ఎఫ్ చెక్కులు 14, 70,500 రూపాయలు విలువ గల చెక్కులను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారులకు అందించారు.అర్హులు గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అందుతాయి అని ఎమ్మెల్యే తెలిపారు. మరెన్నో కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే దిశగా ప్రభుత్వం ప్రణాళిక లు రూపొందిస్తుంది....సర్వే లు



పూర్తి కాగానే త్వరలో ఇందిరమ్మ ఇల్లు...2 లక్షలు రుణమాఫీ, సన్న రకం ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ తో రైతు సోదరులకు అందుతున్నాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం... పేద ప్రజల ప్రభుత్వం... ఆరోగ్య శ్రీ తో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు, అత్యవసరం అయినా వైద్యం అందుతుంది అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు ఉచిత బస్సు ప్రయాణం పథకం తో మహిళల్లో ఆనందం గా వున్నారు అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో తల్లాడ మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు,మహిళా,యూత్, ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దొంగల చేతికి తాళాలు ఇవ్వొద్దు...

**-మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య**



**కేసముద్రం,నవంబర్ 16, (తరంగాలు):** ఇంటి నుండి బయటకి వెళ్లేటప్పుడు కానీ ఊర్ల ప్రయాణం చేసేటప్పుడు తాళం చేతులు వెంట తీసుకువెళ్లాలని, ఇంటి దగ్గరే తాళం చెవిలు ఉంచడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. కేసముద్రం మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై మురళీధర్ తో కలిసి రూరల్ సిఐ సర్వయ్య పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువైన ఆభరణాలు, నగదు, ముఖ్యమైన పత్రాలు ఇళ్లల్లో మరియు బీరువాలో భద్రపరచి ఇంటి నుండి బయటకు వెళ్లే సందర్భంలో తాళం వేసి అట్టి తాళం చెవిని ఇంటి గుమ్మం పై కానీ దుగుట్ల గాని, కరెంట్ మీటర్ బాక్స్ లోపల గాని సబ్బు పెట్టెలలో గోడ దుగుట్లలో గాని చుట్టూ ప్రక్కల ఇంటి ఆవరణంలో పెట్టరాదని, తాళం చెవిలు వెంట తీసుకుని వెళ్లాలని సూచించారు. తాళం చెవులు ఇంటి ఆవరణంలో అందుబాటులో ఉండడం వల్ల దొంగలకు ఇళ్లలోకి చొరబడి దొంగతనాలు సులభంగా చేయడం వీలవుతుందని తెలిపారు. అలాగే బీరువాలో విలువైన వస్తువులు,బంగారం, నగదు, ఉంచి అట్టి బీరువా తాళం చెవిలు మంచం పరుపు క్రింద,తల దిండ్ల క్రింద, పెట్టడం సురక్షితం కాదని అందుబాటులో ఉంచవద్దని అలా ఉంచిన యెడల దొంగలు ఇంట్లో జొరబడితే సులభంగా విలువైన వస్తువులు చోరీకి గురి అవుతాయని తెలిపారు. అట్టి ఇంటి తాళాలు, బీరువా తాళాలు తమ వెంట తీసుకువెళ్లడం వల్ల మీ ఇంటిని చోరీకి గురికాకుండా నివారించవచ్చని అన్నారు. ఇలాంటి విధానాలు పాటించడం వల్ల మీ ఇంటికి భద్రత ఇచ్చినవాళ్లు అవుతారని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ప్రయాణంలో ఆభరణాలు సంచులలో బ్యాగులలో ఉంచవద్దని, విలువైన వస్తువులతో ప్రయాణం చేయరాదని తెలిపారు. సుదూర ప్రాంతాలకు, యాత్రలకు వెళ్లేటప్పుడు ఇంటి చుట్టుపక్కల వారిని అప్పుడప్పుడు ఇంటి వైపు గమనించాలని చెప్పి వెళ్లాలని ఈ సందర్భంగా సీఐ సర్వయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ గా మారుజోడు రాంబాబు



**రఘునాథపల్లి, నవంబర్16,(తరంగాలు)** జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ గా జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మారుజోడు రాంబాబు నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ గా ఎన్నికైన మారుజోడు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను ఇప్పుడున్న యువతకు అనుకూలంగా డిజిటలైజ్ చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ కావ్యకు రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

## సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు సరియైన సమాచారం ఇచ్చి సహకరించాలి

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బాగంగా ఎన్యుమరేటర్లు తమ ఇంటికి వచ్చినప్పుడు సరియైన సమాచారం ఇవ్వాలని సూచించారు. శనివారం రోజున పరకాల మండల పరిధిలోని నాగారం, వెంకటాపురం, హైబోత్ పల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వే పరిశీలించి ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ లకు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు వారు అడిగిన సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్యుమరేటర్లతో పాటు సూపర్వైజర్లు పంచాయతీ కార్యదర్శులు వెంట ఉన్నారు పెద్ది

## ఇనుగుర్తిలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలి

**-ఎంసిపిఐ జిల్లా నాయకుల వినతి**




**కేసముద్రం,నవంబర్ 16, (తరంగాలు):** నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలంలో వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఎంసిపిఐ జిల్లా నాయకులు మద్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లు కోరారు. ఈ మేరకు ఇనుగుర్తి తహసిల్దార్ కార్యాలయంలో శనివారం వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లు సబ్బండవర్గాల పోరాట ఫలితంగా ఇనుగుర్తి మండలం ఆవిర్భవించిందని తెలిపారు. ఇట్టి నూతన మండలాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి మండలానికి అవసరమైన వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ఇదే దోరణిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తూ ఇనుగుర్తిలో రెవెన్యూ శాఖ కార్యాలయం తప్ప ఇతర శాఖల ఏర్పాటును చేయడంలేదని విమర్శించారు. ఇనుగుర్తిలో మండల ప్రజాపరిషత్, పోలీస్ స్టేషన్, విద్య తదితర శాఖలను, కార్యాలయాల భవనాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా 24 గంటలు సేవలందించే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సి)గా మార్చాలని అన్నారు. ఇనుగుర్తికి ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచాలని కోరారు. మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ శాఖలను ఏర్పాటు చేసి అధికారులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ పతాని, సపావత్ లింబా, నాగబెల్లి రఘు, బోళ్ళ అబ్బయ్య, వీరునాయక్ పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల ఎస్సార్ నగర్ గ్రామంలో గత కొన్ని నెలలుగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదు ఇట్టి విషయంపై వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్ 14వ డివిజన్ సయ్యద్ ఇంతియాజ్,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించడం జరిగింది. అనంతరం కాలువలను పరిశీలించి నీళ్ల ట్యాంకి,మురికి కాలువల విషయంపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్ల పెల్లి రహలా,తాళ్ల పెల్లి రాకేష్,అమర్ రాజ్ కుమార్,ఇసూబు పల్లకొండ చందు,ముక్తార్,మహేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జావీద్, సౌరం అభిలాష్,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫీజు గడువు ఈనెల 18 నుంచి 30 వరకు పొడిగించాలి

**-డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ లో డైరెక్టర్ కృష్ణారావు గారికి వినతి పత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 16(తరంగాలు)** పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ఇంకా రెండు రోజులే ఉన్నందున (ఈనెల 18 చివరి తేదీ) ఫీజు గడువును 30 వరకు పొడిగించాలని విద్యాశాఖ డైరెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు వారికి సంబంధించిన స్కూల్ ఎడ్యుకేషన్ వివరాలు ఇంకా యుడైస్ పోర్టల్ లో నమోదు చేసుకోలేదని గతంలో కేవలం పదవ తరగతి విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తే ఫీజు చెల్లించే అవకాశం ఉండేదని కానీ ఈ సంవత్సరం ఖచ్చితంగా 6 నుంచి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి వివరాలు ఆన్లైన్లో నమోదు తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులు వారి వివరాలు ఇంకా పూర్తిస్థాయిలో నమోదు చేయకపోవడంతో పాటు ఆన్లైన్లో విద్యార్థులు నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ నెల 18 నుంచి 30 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏంబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ తరంగాలు** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా నియామకమైన బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోటేశ్వరరావు, జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి గిరిజనులను తక్షణమే జైలు నుండి విడుదల చేయాలి

**-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్**



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 16 (తరంగాలు):** కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఘటనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీల పేరుతో అన్యాయంగా లంబాడీల భూములను గుంచుకొని వారిపై నిర్బంధం ఏర్పాటు చేసి బలవంతంగా భూములను లాక్కొని కేసులు బనాయించి జైలుకు పంపించారు తక్షణమే ఎంతమంది లంబాడి గిరిజనులనైతే జైలుకు పంపించారో తక్షణమే వారిని జైలు నుంచి విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. లంబాడీల ఓట్లతో గెలిచి ముఖ్యమంత్రి అయిన సంగతిని మరిచిపోయిన రేవంత్ రెడ్డి ఇవాళ లంబాడీల పైనే కోరాడ దులిపిస్తున్నారు. ఇది నీకు తగున ఆ ప్రాంతాల్లో పోలీస్ మిలిటరీ ప్రహరాలను శిబిరాలను తక్షణమే తండాల నుండి ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ తిరుపతి నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి,భూక్య జగన్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి,బోడ మురళి నాయక్ రవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాలకు ఆహ్వానం

**-ఆహ్వానించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఈ నెల 18 తేదీ నుండి 20 తేదీ వరకు అన్నపురెడ్డిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించే రాజ్యస్థరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన 2024-25 (జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కు) అశ్వారావుపేట పేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ను హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. శనివారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహానికి ఎం.ఎల్.ఏ జారె వచ్చి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల ఎం.ఎల్.ఏ ను శాలువా,బొకేలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసరాల పిల్లలకు స్వీట్లు పంపిణీ .

**-త్వరలో భవిత సెంటర్ కు స్పైరల్ బైండింగ్ యూనిట్ వితరణ.**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
జగ్గయ్యపేట జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా శనివారం భవిత సెంటర్ లోని (మానసిక) ప్రత్యేక అవసరాల పిల్లలకు ఏపీఎంపీఏ ఆధ్వ ర్యం లో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ఉదయ లక్ష్మి పాఠశాల విద్యార్థుల అవసరాల కోసం స్పైరల్ బైండింగ్ మిషన్ అవసరం ఉందని తెలియజేయగా త్వరలోనే అందిస్తామని నేతలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఏపీఎంపీఏ ప్రధాన కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాష్ , నియోజకవర్గ ఏపీఎంపీఏ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్, కార్యదర్శి గడ్డం రాంబాబు, లీగల్ అడ్వైజర్ మరువాడ ఉమామహేశ్వర మనోహరరావు, దేవరకొండ శ్రీనివాసరావు, తాళ్లూరు దుర్గ, బేతు రంగా తదితరులు పాల్గొన్నారు.

# 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**-టెక్స్టైల్ పార్క్ రైతుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**-ఆనందం వ్యక్తం చేస్తున్న టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులు**



**తరంగాలు/ పరకాల**
కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతుల కోరిక మేరకు 2024 జూన్ 29న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా టెక్స్టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అదేవిధంగా ఇల్లు మంజూరి చేయాలని తాను చేసిన విజ్ఞప్తి మేరకు శనివారం 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటికి ఐదు లక్షల రూపాయలతో 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పార్క్ పై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ రైతులను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వాలని అడిగినదే తడువుగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో రైతులు ఆనందంతో ఉన్నారని అన్నారు.నవంబర్ 19న వరంగల్ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులు ఇండ్ల పట్టాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కు భూములు ఇచ్చిన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారని ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# సజావుగా గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**

**-87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు**

**-నవంబర్ 17న రెండు సెషన్స్, 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ**

**-గ్రూప్ -3 పరీక్షలకు చేసిన ఏర్పాట్లకై పరీక్షా కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలను సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ నేడు,రేపు(నవంబర్ 17,18న) నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు.చింతకాని మండలం రామకృష్ణాపురంలోని సెంట్ థెరిస్సా పాఠశాల,ఖమ్మం విన్ ఫీల్డ్ పాఠశాల,ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని దరిపెల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,పెద్దతండా లోని ప్రియదర్శిని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లలో పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కో-ఆర్డినేటర్లు సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కో-ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్, నిబంధనల మేరకు చేయాలని అన్నారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ ల వద్ద ఎటువంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ప్రిస్కింగ్ సిబ్బంది ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని పక్కగా పరిశీలించి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. అభ్యర్థి కి కేటాయించిన గది నెంబర్, త్రాగునీరు, టాయిలెట్లు పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అన్నారు.నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్లు,నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్,బ్లూటూత్ డివైజెస్,వాచ్, మాథమేటికల్ టేబుల్,లాగ్ టేబుల్,హ్యాండ్ బ్యాగ్స్,జోలాస్,పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్,నోట్స్, చార్ట్స్,లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం,గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి),ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని,చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు.బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని,బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు.ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని అన్నారు.అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్లు స్టీఫెన్, పుల్లారావు, కిరణ్, గోపాల్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# 8 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**-అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు**

**-ఐనవోలు ఎస్ఐ పస్తం శ్రీనివాస్**



**వర్ధన్నపేట ప్రతినిధి,నవంబర్16(తరంగాలు):**
అక్రమ ఇసుక రవాణా, తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఐనవోలు ఎస్ఐ పస్తం శ్రీనివాస్ హెచ్చరించారు.శనివారం ఐనవోలు మండలంలోని వనమాల కనపర్తి గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఎనిమిది ఇసుక ట్రాక్టర్లను ఐనవోలు పోలీసులు పట్టుకున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 8 ట్రాక్టర్లను పట్టుకొని వాటిని స్వాధీనం చేసుకొని,ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి,కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ వెల్లడించారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలు,మొరం త్రవ్వకాలు జరిపినా,అక్రమంగా రవాణా చేసినా కేసులు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి,నవంబర్ 16(తరంగాలు):**
రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ కోడలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,50 కేజీ ల బియ్యం,ఆయిల్ క్యాన్ ను అందింజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు లేతకుల మహేందర్ రెడ్డి,గజవెల్లి ప్రసాద్, కుక్కల భాస్కర్,సంధి దేవేందర్ రెడ్డి,చిలుముల యాకయ్య,పున్నమయ్య, రమేష్, బైరు యాకయ్య, గుడెల్లి వెంకటయ్య,కోలా సంపత్,యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కొరకు నిత్యం ప్రజాక్షేత్రంలో పాటుపడుతున్న తమ్ముడబోయిన అర్జున్ కు జన్మదిన శుభాకాంక్షలు...



**-మిర్యాలగూడ పట్టణ బ్లాక్ అద్యక్షులు తమ్ముడబోయిన అర్జున్ కు బీసీ జేఏసీ సంఘాల తరపున మరియు అనేక ప్రజా సంఘాల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు.......**



**మిర్యాలగూడ ఆర్సీ, 16 నవంబర్, (తరంగాలు)**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ బ్లాక్ నాయకులు తమ్ముడబోయిన అర్జున్ జన్మదినం సందర్భంగా శనివారం బిసి జేఏసీ తరపున అనేకమంది ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీసీ జేఏసీ కో-కన్వీనర్ లు దాసరాజు జయరాజు మరియు చేగొండి మురళీ యాదవ్ తో పాటుగా బీసీ యువజన సంఘం తిరుమలగిరి అశోక్ తదితరులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తదనంతరం బిసిలో బడుగు బలహీన వర్గాలకు చెందిన అతి పెద ప్రజలకు తనవంతుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ బీసీలలో సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా,వెనుకబడిన వర్గాల తరపున నిత్యం ప్రజాక్షేత్రంలో అనేక సమస్యలపై పోరాడుతూ వారి అభ్యున్నతకై కృషి చేస్తున్నందుకు గాను అభినందనలు తెలియజేస్తూ మిర్యాలగూడ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో గల అనేక మంది బిసి జేఏసీ ప్రముఖులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అలాగే భవిష్యత్తులో కూడా బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీల కొరకు నిత్యం పోరాటం చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.

# డాక్టర్ చదువుతున్న చదువులమ్మ తల్లికి 2500 ఆర్థిక సహాయం అందచేత



**-మానవత్వం చాటుకున్న వరంగల్ క్రాస్ రోడ్ చిన్నారులు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మూడేళ్ల వయస్సులోనే తల్లిదండ్రులు మరణంచారు. వృద్ధులైన తాత నానమ్మలు చేరదీసినప్పటికీ తొలగని ఆర్థిక ఇబ్బందులు చిన్నారిని చుట్టుముట్టాయి. వెక్కిరించిన సమాజాన్ని ధీటుగా ఎదుర్కొంటూ మొక్కవోని దీక్షతో చదువుల్లోకి అడుగు పెట్టింది గౌతమి,డాక్టర్ కావాలనే ఒకే ఒక లక్ష్యంతో ముందుకు సాగింది.దీనికోసం కూలి పనులకు వెళ్ళింది.చదువుల కోసం నిద్రలేమి రాత్రులను గడిపింది.చివరికి డాక్టర్ కావాలనే లక్ష్యంతో తొలి ప్రయత్నంగా నీట్ పరీక్షకు హాజరై దంత వైద్య కళాశాలలో సీటు పొందింది. రేయింబవళ్లు కష్టపడి చదువుతూ, కూలి పనులు చేస్తూ మళ్ళీ నీట్ పరీక్షకు హాజరైంది. ఈ మేరకు 507 మార్కులు పొంది మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది.కష్టానికి ఫలితం దక్కినట్లుగా అందరూ సంతోషపడ్డప్పటికీ చదువు కోసం వెళదామంటే ఆర్థిక సమస్యలు గుదిబండల మారాయి. పుస్తకాలు, దుస్తులు,ఫీజులకు డబ్బులు లేక ఎప్పటిలాగే తాత,నానమ్మలతో కలిసి కూలి పనులకు వెళుతోంది.ప్రతి ఏటా రూ.ఒక లక్ష 50 వేలు ఉంటేనే ఆమె చదువుకోగలుగుతుంది.వీటి కోసం దాతలను ఆమె అభ్యర్థిస్తోంది.తన లక్ష్యానికి ఆర్థిక సహాయాలు అందించండి అంటూ వేడుకుంటుంది గౌతమి.ఈ విషయాన్ని కె.పి.ఎస్.జి సోషల్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా వాట్సాప్ గ్రూప్ ద్వారా పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ వాట్సాప్ లో వారం రోజుల నుండి మెసేజ్ చేస్తు దాతల సహాయం కోరుతున్న సమయంలో చిన్నారులు భూక్యా.రక్షిత(11) భూక్యా.యశ్వంత్ నాయక్ లు ఏమైంది డాడీ ఆ అక్క కి అని అడుగగా అక్క డాక్టర్ చదుకోవడానికి డబ్బులు లేవు అక్కని చదివించడానికి ఆర్థిక సహాయం కావాలి అని చెప్పగా వెంటనే పెద్ద మనసు తో స్పందించి,వారి కిడ్డీ బ్యాంక్ లో దాచుకున్న డబ్బులను చదువులమ్మ తల్లి కి 2500 ఆర్థికసాయం అందించారు. చిన్న పిల్లలైనా మానవత్వానికి లోటు లేకుండా పెంచుతున్న తల్లిదండ్రులకు జోహార్లు.

# నల్గొండపై మరిన్ని పరిశోదనలు రావాలి...




**-మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**
**-ఘనంగా నల్గొండ సమగ్ర స్వరూపం ఆవిష్కరణ**

**నల్గొండ ఆర్సీ, నవంబర్ 16(తరంగాలు):** తెలంగాణ సారస్వత పరిషత్తు నల్గొండ జిల్లా సర్వస్వాన్ని రూపొందించి విడుదల చేస్తున్నదని, గతంలో అనేక మంది వ్యక్తులు, సంస్థలపై కొన్ని జిల్లాలలో సారస్వాలు వచ్చినప్పటికీ తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన నల్గొండ జిల్లా సారస్వము సమగ్రంతో కూడుకొని ఉందని ,తెలంగాణ సారస్వత పరిషత్తు తీసుకువచ్చిన ఈ గ్రంథంలో అన్ని అంశాలను పొందుపరిచారని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ సారస్వంత పరిషత్తు ను అభినందించారు.నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధావిష్కరణ సభలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య సూర్య ధనుంజయ్, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఆచార్య సాగి కమలాకర్ శర్మ, సంయుక్త సంచాలకులు సమాచార ప్రజా సంబంధాల శాఖ కన్నెకంటి వెంకట రమణ, కార్యదర్శి జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, పర్యాటక ప్రదేశాలు, జాతరలు, పండుగలు, వైద్య ఆరోగ్య వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి



మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో ఇది 20వ జిల్లా అని అన్నారు. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జరిగిన ఈరోజు కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వైఎస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ, సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకటరమణ, నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్,ప్రముఖ సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య, డా. తండు కృష్ణ చైతన్య, డా. బండారు సుజాత శేఖర్, పున్న అంజయ్య, డా. భిన్నూరి మనోహరి, డా.సాగర్ల సత్తయ్య లు అతిధులుగా హాజరయ్యారు.సారస్వత పరిషత్తు ఇప్పటివరకు జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూలు, రాజన్న సిరిసిల్ల, వనపర్తి, నిజామాబాద్, సిద్దిపేట, ఆదిలాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, కరీంనగర్ తదితరులు పాల్గొన్నారు. సార్వత్రక పరిషద్ 19 జిల్లాల సమగ్ర స్వరూప గ్రంథాలను అందుబాటులోకి తెచ్చింది. నల్గొండ జిల్లా 20 వ ప్రచురణ. మరి కొన్ని జిల్లాల సమగ్ర స్వరూపం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సంపుటాలు పూర్తయితే వివిధ రంగాల్లో తెలంగాణ విశ్వరూపం ప్రదర్శితమయ్యే అక్షర సంపద అందుబాటులోకి వస్తుందని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య తెలిపారు.దాదాపు 435 పేజీలకు పైగా ఉన్న ఈ గ్రంథంలో నల్లగొండ జిల్లాకు సంబందించిన దాదాపు పలు చారిత్రక, సాహిత్య, నైసర్గిక స్వరూపం, విద్య, కళా, సాహితీ, రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలపై 45 మంది ప్రముఖులు రాసిన వివిధ వ్యాసాలున్నాయి.శాసనాల శాస్త్రి గా పేరొందిన బీ.ఎన్ శాస్త్రి రచించిన నల్లగొండ జిల్లా సర్వస్వం అనంతరం సమగ్ర రూపంలో తిరిగి తెలంగాణా సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం వెలువడిందని వెంకటరమణ అన్నారు.


# బాధిత కుటుంబానికి అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, నవంబర్16(తరంగాలు):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బాదావత్ బిచ్చ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం 50 కిలోల బియ్యంతో



పాటు ఆయిల్ క్యాన్ ను అందజేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల మహేందర్ రెడ్డి,బైరు యాకయ్య, సంధి దేవేందర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, ఎల్లస్వామి, కోలా సంపత్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి డిప్యూటీ చైర్మన్ కు చొప్పరి సోమయ్య శుభాకాంక్షలు



**వర్ధన్నపేట,నవంబర్16(తరంగాలు):** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ కు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వరంగల్ జిల్లా చీపు ప్రమోటర్ చొప్పరి సోమయ్య శుభాకాంక్షలు తెలిపారు. 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్,సౌత్ కొరియా,నాలుగు దేశాలలో విజయవంతంగా పర్యటించి శనివారం రాత్రి హైదరాబాదుకు చేరుకున్న సందర్భంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ కు ముదిరాజ్ మహా సభ నాయకులు స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్ట పడ్డ కార్యకర్తలకు గుర్తింపు కరువు

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూర అశోక్ గౌడ్**



**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్16 (తరంగాలు):** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నేడు కనీస గుర్తింపు గౌరవం లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూర అశోక్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా పది సంవత్సరాల నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశామని అలాంటి కార్యకర్తలను విస్మరించడం దారుణమన్నారు.వేరే పార్టీలో ఉంటూ తాము కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు పోతుంటే తమని చూసి నవ్వుకున్న వారు నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని తెలిసి ఆ స్థాయి, ఈ స్థాయి నాయకులమని చెప్పుకొని పార్టీలో చేరి పెత్తనం చెలాయిస్తున్న కొంతమంది నాయకుల వల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని మండిపడ్డారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం కోసం ఎమ్మెల్యేను గెలిపించుకోవడం కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు అనేది లేకుండా కొత్తగా వచ్చిన వారికి పదవులు ఇవ్వకుండా ఎప్పటి నుండో పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తల మనోభావాలను అర్థం చేసుకొని స్థానిక ఎమ్మెల్యే ఆలోచించి వారికి పదవులు ఇవ్వాలని కోరారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు....

**-పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం...**



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి** ఈనెల 19 మంగళవారం రోజున వరంగల్ నగర పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యం లో సభా స్థలి ప్రాంతాన్ని రాష్ట్ర మంత్రులు కొండ సురేఖ,దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా ఏర్పాట్లకు సంబంధించి గ్రౌండ్ ఆవరణను కలియ తిరిగి పరిశీలించిన మంత్రులు ఏర్పాట్లకు సంబంధించిన మ్యాపు ను పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సభకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీ ఏర్పాట్లు ఉండాలన్నారు.సభ ప్రాంగణంలో డ్వాక్రా ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను ఇందిరా మహిళా శక్తికి సంబంధించిన క్యాంటీన్ ఏర్పాట్లను ఈ సందర్భం గా మంత్రులు పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు ఐ అండ్ పి ఆర్ కమిషనర్ డాక్టర్ హరీష్ వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,కేఆర్ నాగరాజు, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తాణాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి భౌతిక దేహానికి నివాళులర్పించిన

**-పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 16(తరంగాలు):**
నెక్కొండ మండల కేంద్రానికి చెందిన పోలిశెట్టి శాంతమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి శాంతమ్మ భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి ఆమె యొక్క పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.నివాళులర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు పార్టీ బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కోండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, మహమ్మద్ అన్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నెక్కొండ మండలం మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు రామరపు శిరీష-రాము,ఈదునూరి ప్రభాకర్, వనం యాకాంతం, యూత్ కాంగ్రెస్ నాయకులు మోటం కిట్టు,కందిక వీరస్వామి, తదితరులు ఉన్నారు.

# ఇందిరా మహిళా శక్తి మేళా ప్రారంభం

**-వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, కంప్యూటర్ ఎంబ్రాయిడరి,చేనేత వస్త్రాలు,ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అందుబాటులోకి..**
**-స్వశక్తి మహిళలకు అండగా నిలవాలి..**
**-హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య**

**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**
ఓరుగల్లుతో పాటు పలు ప్రాంతాల చేనేత వస్త్రాలు, వివిధ సౌందర్య ఉత్పత్తులు దేశ విదేశాల నుంచి మంచి గుర్తింపు లభిస్తున్నది. ఇక్కడ కళాకారులు, స్వశక్తి మహిళలు ఎంతో శ్రమించి మగ్గంపై తీర్చిదిద్దిన దుస్తులు అనేకమంది మనసులు దోచుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇంత గుర్తింపు పొందిన వస్త్రాలు,వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులకు మరింత గిరాకీ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ఈనెల 19న వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఓరుగల్లు స్వశక్తి మహిళలు నేసిన చేనేత వస్త్రాలతోపాటు వివిధ విభిన్నమైన సౌందర్య ఉత్పత్తులను ఫుడ్ స్టాల్స్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఇందిరా మహిళా శక్తి మేళాను ఈనెల 18 సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. ఇందులో చేనేత వస్త్రాలతో పాటు వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు,చిల్లి, పసుపు మసాలా ఉత్పత్తులు, మహిళల వస్త్రాలపై కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్, కొబ్బరి, పల్లీలు,నువ్వులు,సన్ ఫ్లవర్ నుంచి తీసిన స్వచ్ఛమైన నూనె ఈ మేళాలో అందుబాటులో ఉంటాయి. వివాహమైనా, గృహప్రవేశమైనా అవసరమయ్యే ఐరేని,బోనాల కుండలు ఈ మేళాలో విక్రయించనున్నారు. వివాహానికి అవసరమయ్యే కుండలను డిజైన్ల రూపంలో అందుబాటులో ఉంచనున్నారు.ఈ కుండల వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటూ స్వశక్తి మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారు. జిల్లాలోని ప్రజలందరూ ఉచితంగా ఇందిరా మహిళా శక్తి మేళాను సందర్శించే అవకాశం ఉందని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. ప్రజలు ఓరుగల్లుతో పాటు వివిధ విభిన్నమైన చేనేత ఉత్పత్తులు, వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, ఆకట్టుకునేలా తయారుచేసిన ఇంటీరియర్ డెకరేషన్ సంబంధించిన ఐటమ్స్ విస్తృతంగా కొనుగోలు చేయాలని, తద్వారా చేనేత పరిశ్రమ, వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను ఆదరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని తెలిపారు. జిల్లాలోని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు ఇతర ప్రాంతాల్లో తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకునే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ మేళా కొనసాగుతుంది అని అన్నారు.మెయిన్ ఎంట్రన్స్ తో పాటు సుబేదారి,రెవిన్యూ కాలనీ నుండి కూడా ఎంట్రన్స్ ఉంటుంది అని తెలిపారు.దీంతోపాటు జిల్లా ప్రజలు వివిధ ప్రాంతాల్లో తయారైన విభిన్న రకాల ఉత్పత్తులను కొనుగోలు చేసుకునేందుకు ఈ ఇందిరా మహిళా శక్తి మేళ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ ప్రదర్శన వివిధ ప్రాంతాల నుంచి స్టాల్స్ ఏర్పాటు చేసే ఇందిరా మహిళా స్వశక్తి మహిళా సంఘాలకు ఇది మంచి ఆతిథ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ మేళాను సందర్శించి నాణ్యమైన ఉత్పత్తులను పెద్ద ఎత్తున కొనుగోలు చేయాలని కోరారు. ఎంతో కష్టపడ్డ కళాకారులు,స్వశక్తి సంఘాలకు తోడ్పాటును అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి పర్యటన పురస్కరించుకొని ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని,జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# బంగారు భవిష్యత్తును చేతులారా చేజార్చుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్

**-తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం కొంతమందికైనా అందింది.**
**-రాష్ట్రానికి జరిగిన నష్టం ప్రజలకి సరిగ్గా అవగాహన కాలేదు.**
**-గత ప్రభుత్వం పై వ్యతిరేకత రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కి కలిసి రావడం ప్రభుత్వ ఏర్పాట్లు రేవంత్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించడం.**
**-బంగారు తెలంగాణ నుండి ప్రజా తెలంగాణ వైపు ప్రజలని మన్నించిన మేధావులు.**
**-పదేళ్ల నష్టాన్ని ప్రజాపాలనలో కాపాడుతారని నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారు.**
**-వచ్చినా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు కాంగ్రెస్ దే లేకుంటే చేజార్చుకున్నట్టే.**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రం కోసం సబండవర్గాలు మహా ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణ , కోటి ఆశలతో నిధులు నీళ్లు నియామకాలు సకల జనులకు అంది సుభిక్షంగా ఉంటుందని చివరి దశ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ.1200 మంది ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఎజెండాగా ఆవిర్భవించిన పార్టీ, ప్రజల ఆకాంక్షను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యంగా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేయించడం. ఇవన్నీ ఒక చరిత్ర, రాష్ట్రము ఏర్పాటైన తర్వాత రాష్ట్రం కోసం పోరాడిన పార్టీకి అవకాశం ఇచ్చి దేశానికి ఆదర్శంగా పాలన జరిగే విధంగా ఉంటుందని ప్రజలు నమ్మి ఆ విశ్వాసంతో గత ప్రభుత్వాన్ని అందలమెక్కిస్తే వారి కుటుంబ పాలన నియంత పాలనాలో ప్రజలను మరచిపోయి అవినీతి అక్రమాల్లో కూడుకుపోవడం జరిగింది ఉద్యమకారులను మరిచి ద్రోహులకు పెద్దపీట వేయడం ప్రజలు జీర్ణించుకోలేకపోయారు అభివృద్ధి పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని విద్వాంశం వైపు నడిపిస్తున్నారని మేధావులు ప్రజలను మేల్కొలుపు చేస్తే పదేళ్ల తర్వాత ఆ ప్రభుత్వానికి చరమగీతం పాడి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటుకు నాంది పలికారు. కోటి ఆశలతో కొత్త ప్రభుత్వాన్ని స్వాగతించిన ప్రజలకు నిరాశే మిగులుతుంది, అభివృద్ధి వెనుకకు పోయిందని తెలంగాణ జిడిపి తగ్గిందని అప్పుల్లో కూడుకుపోయిన తెలంగాణ సంక్షేమ పథకాలు అందించడం విఫలమవుతుందని పదేపదే ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. భవిష్యత్తును ఎంతో అందంగా ఊహించుకున్న ప్రజలు, తమ కలలు సాకారం అవుతాయి అనుకున్నారు కానీ కలలు కలలుగానే మిగులుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ వారి జీవితాల్లో మార్పు రావడం లేదు. ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజలకు ఇంతవరకు న్యాయం జరగలేదని జగమెరిగిన సత్యం. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాసం రాయడం వారు చేస్తున్న తప్పిదాలను సరి చేసుకొని మరోసారి అవకాశం కోసం ప్రజలకు దగ్గర కావాలనేదే నా అభిప్రాయం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అనివార్యం కావాలనేదే మా ఆలోచన అందుకు పునాది తెలంగాణ రాష్ట్రం నుండే మొదలు కావాలనేదే మా ఆలోచన ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే ప్రజలకు కావాల్సిన విషయాలపై అవగాహన చేస్తూ నిజంగా రాష్ట్రం అప్పులల్లో కూడుకుపోయి ఉంటే ప్రజలకు వివరించి పథకాల్లో ఇతర సంక్షేమ పథకాల్లో వారికి అందించే భృతి తగ్గించడమో, ఎమ్మెల్యేలకు ఎంపీలకు మంత్రులకు ముఖ్యమంత్రులకు ఇచ్చే జీతభత్యాల్లో కోత విధించడం ఇతర విధివిధానాలు ప్రభుత్వం ప్రజల కోసం చేయాల్సినటువంటి మంచి పనులను వివరిస్తూ ప్రజలను తమ వైపుకు ఆలోచింపజేసే విధంగా చైతన్యం చేయాల్సిన అవసరం ఉన్నది ఎందుకంటే ఇతర దేశాల్లో ఆర్థిక సంక్షోభం వల్ల ఎన్నో నష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ దేశాలు ఇప్పటివరకు కూడా ఆర్థిక సంక్షేమం నుండి బయటపడలేకపోతున్నాయి కాబట్టి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది , వారికి కొంత న్యాయం జరిగే విధంగా సంక్షేమ పథకాలు ఇస్తూ భవిష్యత్తు నిర్మాణంలో మంచి జరిగే విధంగా భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం కానీ కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు కొట్టే విధంగా చర్యలు తీస్తూ ఉద్యోగాల్లో నష్టం చేస్తూ సమ సమాజాన్ని నిర్మించే బాధ్యత కలిగి ఉన్న ప్రభుత్వాలే ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అది అంతిమంగా ప్రజా వ్యతిరేకతకు దారి తీసి ప్రభుత్వాలను కూల్చిపోయే విధంగా మరోసారి అవకాశం రాలేని స్థితికి తీసుకురావద్దనేది అభిప్రాయం వ్యక్తిగత లాభాల కోసం కుటుంబ స్వార్థ ప్రయోజనాల కోసం ఒక పదవిని ఉపయోగించుకోవద్దనేది ఈ ప్రభుత్వం లోని పెద్దలకు తెలియజేస్తున్నాం, తెలంగాణ రాష్ట్రంలో అన్ని తరాల వారు గుర్తు చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం పాలన ఉండాలని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని మా ఆకాంక్ష. కోటి ఆశలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటూ వస్తున్న ప్రజలు ప్రతిసారి మోసపోతూనే ఉన్నారు గోసపడుతూనే ఉన్నారు పార్టీల కోసం పని చేసినటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగడం లేదు. ఆ నాయకులకు అవకాశం రావడం లేదు తద్వారా సమ సమాజ నిర్మాణానికి ఆటంకాలు కలుగుతుంది ఓటు బ్యాంకు రాజకీయాలు కాకుండా వ్యవస్థను మార్చే రాజకీయాల వైపు ఒక్కసారి అడుగులు వేసి చూడండి జనం నీరాజనం పడతారు తెలంగాణ ఉద్యమాన్ని 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినాడు ఒక్క రూపాయి కూడా ఆశించకుండా ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం జరిగింది ఆ విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించి ప్రజలు మొన్నను పొందారు అదే విధంగా పాలన ఉండి ఉంటే వారికి నీరంతరం ప్రజలు నీరాజనం కట్టేవా, కాబట్టి గతంలో జరిగిన తప్పిదాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం నేర్చుకొని ఆ తప్పిదాలు చేయకుండా బంగారు భవిష్యత్తు కాంగ్రెస్కు ఉండాలని వచ్చిన అవకాశాన్ని చేతులారా చేజార్చుకోకుండా చూసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆదర్శవంతమైన పాలన కోసం వేచి చూస్తూ మీ ఓటర్,తెలంగాణ వాది.

**ఆర్టికల్ రాసింది:**
తాడిశెట్టి క్రాంతి కుమార్ తెలంగాణ ఉద్యమకారుడు,రాజకీయ విశ్లేషకుడు,హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్,తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్,వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట్.

# చంద్రపూర్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**చంద్రపూర్, నవంబర్ 16(తరంగాలు):**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ అబ్జర్వర్ గా చంద్రాపూర్ నియజకవర్గానికి నియమింపబడిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, చంద్రాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ తో ప్రచారా సభలో పాల్గొనడం జరిగింది.కాంగ్రేస్ పార్టీ యొక్క గ్యారంటీ లు వివరించారు. తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి గూర్చి ఎన్నికల సభలో చెప్పడం జరిగింది.చంద్ర పూర్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ పద్వీకర్ భారీ మెజారిటీతో గెలుస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు .

# ప్రభుత్వ కార్యాలయాల్లో సహ చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలి

**-పర్వతగిరి మండలం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**
**-సహ రక్షణ చట్టం 2005 వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఎద్దు రాహుల్**



**పర్వతగిరి, నవంబర్16(తరంగాలు):**
వర్ధన్నపేట నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులను ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఎద్దు రాహుల్ డిమాండ్ చేశారు.శనివారం పర్వతగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 బోర్డులను ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని కోరుతూ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు ఎద్దు రాహుల్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్ధమైన సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని,గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల యందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని అదేవిదంగా కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమాచారాన్ని పూర్తి స్థాయిలో తెలిసేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) (8) (ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17 అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు.సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖాపరమైన అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సమ్మన్,దినేష్, రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# చిన్నారి ఆధ్య కు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

**హైదరాబాద్, నవంబర్16(తరంగాలు):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి చిన్నారి ఆధ్యకు తమ ఆశీస్సులు అందజేశారు.హైదరాబాద్ కూకటపల్లి కేపీహెచ్బీ కాలనీలోని పీఎన్ఆర్ ఏంపైర్ శ్రీరస్తు హాలులో శనివారం జరిగిన వొలం రాజశేశ్వర రావు -గీతారాణి,వొలం మనోజ్ కుమార్ -పావనిల గారాల పట్టి ఆధ్య శారీ ఫంక్షన్ కు పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీలు హాజరై అక్షింతలు జల్లి చిన్నారిని ఆశీర్వదించారు,తమ శుభాకాంక్షలు తెలిపారు.





# పెళ్లి బస్సులపై అద్దె భారీ తగ్గింపు

**ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి**



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 16 (తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను అద్దెకు తీసుకునేవారికి అద్దె రుసుము భారీగా తగ్గించిందని ఆర్టీసి నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివాహాలు,తీర్థ యాత్రలు, దైవ దర్శనాలకు ఆర్టీసి బస్సులను అద్దెకు తీసుకునే వారికోసం సంస్థ 15నుండి 20 శాతం వరకు అద్దెను తగ్గించ్చిందని తెలిపారు. ముందుగా బస్సులను బుక్ చేసుకునేవారు 9959226052, 8919313229, 9989038476 నెంబర్లను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# బీఆర్ఎస్ మాత్రమే సెక్యులర్ పార్టీ

**-రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్**



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**

బీఆర్ఎస్ మాత్రమే సెక్యులర్ పార్టీ అని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ నాయకులతో కలిసి శనివారం రోజున విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బీజేపీ ఒకటేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీ రుణాలు మాయమయ్యాయి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన మైనార్టీ రుణాలను సైతం కాంగ్రెస్ నిలిపివేసిందని ఆరోపించారు.మహిళలకు కుట్టు మిషన్లు అందజేసే కార్యక్రమాన్ని సైతం ఎగవేసిందని అన్నారు.మైనార్టీల సంక్షేమాన్ని అమలు చేయడం,హక్కులను కాపాడడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు.రానున్న రోజుల్లో మైనారిటీలు పోరుబాట పడతారని అన్నారు.కాళోజీ కళాక్షేత్రం పేరును ఉర్దూలో సైతం అధికారికంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మైనార్టీలు సాధించుకున్న షాది ఖానా నిర్మాణం ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు.మైనార్టీల మేలుకోరేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో నయీముద్దీన్, సయ్యద్ మసూద్, ఇస్మాయిల్, ఖలీల్,తస్లీమ్,గౌస్ ఖాన్,అహ్మద్, అబిద్,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు పోరాడుతాం

**మోడం మల్లేశం**



**నల్లబెల్లి,నవంబర్ 16 (తరంగాలు):** నల్లబెల్లి మండలంలోని శనిగరం ఏరియా మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏరియా కమిటీ జనరల్ బాడీ నిర్వహించిన సమావేశంలో ఏఐ ఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ అనేక సంవత్సరములుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడులను తీసుకువచ్చినది.దీని ఫలితంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులు హరించబడతాయి.దీనితో బిజెపి సర్కార్ బహుళ జాతి కంపెనీలతో మిలాకతు అయి దేశంలోని కార్మికుల శ్రమను కారు చౌకగా కట్టబెట్టడానికి కార్మిక చట్టాల సవరణకు పూనుకున్నదని ప్రశ్నించారు. అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కోట్లాదిమంది కార్మికుల శ్రమను దోచుకొనుటకు ఉపయోగపడుతుందన్నారు వారికి కనీస వేతనాలు అందక,పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగకపోవడంతో నిత్యం పేదరికంతో,దారిద్రంతో వారి కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నాయి. ఆ కార్మికులకు,వారి పిల్లలకు కనీస విద్య, వైద్యం పాలకులు అందించలేకపోతున్నారు. కార్మికుల కోసం నియమించబడిన కార్మిక శాఖ ఈరోజు నామమాత్రముగా ఉంటున్నది. కార్మికుల హక్కులను కాపాడే విధముగా లేదు.కావున కార్మిక వర్గం ఇప్పటికైనా సంఘటితంగా,ఐక్యంగా నిలబడి కేంద్ర ప్రభుత్వం,బిజెపి సర్కార్ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులు రద్దు అయ్యే వరకు పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఈర్ల రాజు. మానగాని ప్రశాంత్,కోమండ్ల రమేష్,వైనాల రవి, జన్ను రవి,రమేష్ ,మధుకర్,లింగన్న,బద్రు,పిట్టల దేవేందర్,తాళ్లపల్లి రవి,రాజు బిక్షపతి,అనిల్, రాజన్న,ఐలమ్మ ఉపేంద్ర,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాపాడటం అందరి బాద్యత






**-పిల్లలకు అందమైన బాల్యాన్ని బహుమతిగా ఇవ్వాలి**

**-డాక్టర్ అనితా రెడ్డి**

**వరంగల్ ప్రతినిధి, నవంబర్16(తరంగాలు):** బాలల హక్కులను కాపాడటం అందరి బాద్యత అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆద్వర్యంలో సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని హన్మకొండ కేయూ దగ్గర లోని మా సాయి భోధివృక్ష స్కూల్ లో “స్టాండ్ ఫర్ చైల్డ్ రైట్స్ - నో చైల్డ్ లెఫ్ట్ బిహైండ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి ప్రారంభించారు అనంతరం పిల్లలు పాడిన పాటలు, డాన్సులు అతిథులను అలరించాయి. ఈ సందర్భంగా




డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, పిల్లలకు నాణ్యతతో కూడిన విద్యా సౌకర్యాలు,ఆరోగ్య సౌకర్యాలు అందించాలని,బద్రతతో కూడిన బాల్యం ఇవ్వాలని తెలిపారు.పిల్లల హక్కులను కాపాడటం లో తను కృషి చేస్తా అని తెలిపారు.అన్ని ఎన్. జి. ఓ. కలిసి “ చైల్డ్ అడ్వకసీ ఫోరం” ఏర్పాటు చేసి సమిష్టిగా పిల్లల హక్కులను కాపాడటం,చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లా గా మార్చడానికి పని చేస్తున్నమని తెలిపారు. పిల్లల హక్కులకు భంగం కలిగిస్తే జేజే చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. మనం అందమైన బాల్యాన్ని పిల్లలకు బహుమతిగా అందించినప్పుడే నిజమైన బాలల దినోత్సవం అన్నారు. బద్రతతో ఎదిగేందుకు అందరం బాసటగా నిలుస్తామని,పిల్లల హక్కులను కాపాడుతాం అని, ఏ పిల్లలు బడి బయట ఉండకుండా చూస్తామని, బాల్యవినాహలు, చైల్డ్ లేబర్ వ్యవస్థను రూపుమాపుతామని ప్రతిజ్ఞత చేస్తూ అందరిచే డాక్టర్ అనితా రెడ్డి చేయించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, నిర్వాహకురాలు మానస, టీచర్స్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి





**-మంత్రి కొండా సురేఖ...**

**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 16 (తరంగాలు):** 19న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శనివారం హన్మకొండలోని డిసిసి భవన్ లో నిర్వహించిన పార్టీ అంతర్గత సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గడప గడపకు చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను



విజయవంతం చేసే దిశగా పార్టీ కేడర్ సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని నేతలు, కార్యకర్తలకు మంత్రి సురేఖ కోరారు.ఆ రోజున కాళోజీ కళా క్షేత్రం ప్రారంభోత్సవంతో పాటు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో సీఎం పాల్గొననున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , ఎంపీలు బలరాం నాయక్ , కడియం కావ్య , జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేన రెడ్డి , పలువురు కార్పోరేషన్ ఛైర్మన్ లు,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి

**-నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి.....**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్**





**సంగారెడ్డి,నవంబర్16(తరంగాలు):** విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించి,నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ , కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి , టి ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు వేణు, సిపిఐ నాయకులు రైమన్ ,కాజుద్దీన్, మాట్లాడుతూ సంగారెడ్డి మండలంలో కోత్లాపూర్ శివారులో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తన్నూరి స్వాతి పాఠశాలలోని తరగతి గదిలో శనివారం ఉదయం ఉరేసుకొని చనిపోయిందని హాస్టల్ అధికారులు తెలుపుతున్నారని, స్వాతి మృతిపై సమగ్ర విచారణ జరిపి ఘటనకు బాధ్యులైన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకురావడం విద్యార్థి ఎస్ఎఫ్ఐ నాయకులకు ఫోన్ చేయడంతో ప్రజాసంఘాలుగా విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని మార్చురీ గది వద్ద నిరసన చేపట్టారు.విద్యార్థి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతోపాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఒకరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు,రవి,సాయి,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# 18వ నేషనల్ ఫ్రాంటియర్స్ ఆఫ్ ఇంజనీరింగ్ సింపోజియం

**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్, ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ ( ఐ ఎన్ ఎ ఈ) సంయుక్తంగా 18వ నేషనల్ ఫ్రాంటియర్స్ ఆఫ్ ఇంజనీరింగ్ సింపోజియంను నిర్వహిస్తున్నాయి. సింపోజియం ప్రారంభోత్సవం ఎన్ ఐ టి వరంగల్లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్లో జరిగింది. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ఐఎన్ఏఈ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శివాజీ చక్రవర్తి, ఎన్ఐటీ వరంగల్ డీన్ (రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్) ప్రొఫెసర్ శిరీష్ సోనావానే ప్రారంభోత్సవానికి అతిథులుగా హాజరయ్యారు.దీపం వెలిగించిన అనంతరం ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభోపన్యాసం చేశారు. ఇంజినీరింగ్లో లో తాజా పరిశోధనలను పంచుకునేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "రెండు రోజుల సింపోజియం సంకలిత తయారీ మరియు ఆటోమేషన్,స్మార్ట్ గ్రిడ్: పవర్ ఎలక్ట్రానిక్ కన్వర్టర్లు, కంట్రోల్ అండ్ ప్రొటెక్షన్, గ్రీన్ హైడ్రోజన్,స్టోరేజ్ టెక్నాలజీస్,క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ అనే నాలుగు థీమ్లలో ప్లీనరీ,కీనోట్ సెషన్లను నిర్వహిస్తోంది. ఐ ఎన్ ఎ ఈ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శివాజీ చక్రవర్తి ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ గురించి ఈ ఈవెంట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. సింపోజియంలో ఇంత బాగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రొఫెసర్ ఇంద్రనీల్ మన్నా ఆన్లైన్లో చేరి తన సందేశాన్ని పంచుకున్నారు. ప్రొఫెసర్ శిరీష్ సోనవానే,డీన్ (ఆర్&డి) సింపోజియమ్కు అందించిన మద్దతు కోసం ఐ ఎన్ ఎ ఈ అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్కు ధన్యవాదాలు తెలిపారు.వివిధ ఇంజినీరింగ్ సంస్థలకు చెందిన 70 మంది అధ్యాపకులు మరియు పరిశోధకులు రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో 28 పోస్టర్లు ప్రదర్శించబడతాయి మరియు అదనంగా జాతీయ స్థాయి పోటీలు, తయారీ పద్ధతులలో ఆవిష్కరణలు రేపు నిర్వహించబడతాయి, ఇక్కడ భారతదేశం అంతటా విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శిస్తారు. ఉత్తమ ఆలోచనలకు రూ.40,000 మరియు రూ. 20,000 నగదు బహుమతులు అందజేస్తారు. రేపు సాయంత్రం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఐ ఎన్ ఎ ఈ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఇంద్రనీల్ మన్నా,ఐ ఎన్ ఎ ఈ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ శివాజీ చక్రవర్తి అ3తిథులుగా హాజరుకానున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి వివాహ ఆహ్వానం అందజేసిన ఉప్పల వెంకటేష్



**హైదరాబాదు నవంబర్16(తరంగాలు):** మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని విఎంఆర్ కన్వెన్షన్‌లో జరగనున్న తన చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ వివాహ మహెూత్సవానికి రావలసిందిగా, మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌గారిని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, కేసీఆర్‌కి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు









**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్16(తరంగాలు):** ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ నెల 19వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం,ప్రజా పాలన విజయోత్సవ సభ ఏర్పాటుకు సంబంధించి శనివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నంప్రభాకర్,ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎంపీలు బలరాం నాయక్,కడియం కావ్య,ఎమ్మెల్సీలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, పలు కార్పోరేషన్ల చైర్మన్లు,నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,ప్రజా ప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ప్రెసిడెంట్,మంత్రులను కలిసిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని









**హన్మకొండ,నవంబర్16:** టీపీసీసీ ప్రెసిడెంట్,ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పర్యావరణ అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు కలిశారు.ఈ నెల 19 వ తేదీన వరంగల్ నగరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో శనివారం హన్మకొండలోని డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమీక్ష సమావేశానికి విచ్చేసిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,కొండా సురేఖ,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి రవీందర్ రావు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## లింకు రోడ్ల నిర్మాణంతో ప్రధాన రహదారులపై

# ట్రాఫిక్ నియంత్రణతో పాటు రద్దీని తగ్గించవచ్చు

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్‌నవంబర్16(తరంగాలు):** హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్డిసిఎల్) లింక్ రోడ్ల నిర్మాణంలో భాగంగా 29 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఫాక్స్ సాగర్ – రాంరెడ్డి నగర్ ఇండస్ట్రియల్ ఏరియా లింక్ రోడ్డు పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హెచ్ఆర్డీసీఎల్ అధికారులతో కలిసి ఈరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ లింకు రోడ్ల నిర్మాణంతో ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ తగ్గడంతో పాటు సమీప ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయి. ఈ లింకు రోడ్ల పనులలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, స్థానిక నాయకులు ఇస్మాయిల్, హెచ్ఆర్డిసిఎల్ సీఈ శ్రీనివాస్, ఈఈ విజయ్ కుమార్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేందర్ రెడ్డి, న్యాక్ ఇంజనీర్ జయశ్రీ , విజయ్ కుమార్, విట్టలయ్య, హెచ్ఆర్డిసిఎల్ అధికారులు జెరెమయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న
# జంగా రాఘవ రెడ్డి కుటుంబం











**వేములవాడ, నవంబర్16(తరంగాలు):** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర ఆయిల్ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకున్నారు. చైర్మన్ జంగా సుజాత-రాఘవ రెడ్డి దంపతులకు ఆలయ అర్చక బృందం, అధికా రులు ఘనంగా స్వాగతం పలికారు. చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుటుంబ సభ్యులు రాజన్నకు ముక్కులు చెల్లించుకుని గర్భ గుడిలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చక బృందం జంగా రాఘవ రెడ్డి కుటుంబ సభ్యు లకు ఆశీర్వచనం గావించారు. ఆలయ అధికారులు చైర్మన్ కుటుంబ సభ్యులకు స్వామి వారి ప్రసాదం చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి దూరంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 16 (తరంగాలు):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దూరంగా వుంటున్నారని నెక్కొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య అన్నారు. శనివారం నెక్కొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాల ప్రారంబాలను స్థానిక ఎమ్మెల్యేలు ప్రారంభం చేస్తుంటే నర్సంపేట నియోజక వర్గంలో మాత్రం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. కనబడుటలేదు. టీకొట్టులు,టింబర్ డిపోలు ప్రారంభించిండం తెలుసు కానీ.రైతులు పండించిన పంటల కేంద్రాన్ని ప్రారంభించకపోవడం సిగ్గుచేటు అని.అంతేకాకుండా ఎలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించండం అధికార దాహానికి నిదర్శనం అని,వారికి అధికారులు వత్తాసు పలకడం ఏంటో అర్థం కావడం లేదన్నారు.అధికారులు తస్మాత్ జాగ్రత్త వచ్చేది.మా గవర్నమెంట్ అన్ని వడ్డీ తో సహా తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి,మాజీ ఉప సర్పంచ్ విరభద్రం,రామాలయం మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,నాయకులు దాసరి శ్రీనివాస్,తోట సాంబయ్య,వాగ్య నాయక్,లింగ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలను తీర్చే దైవం హరిహర సుతుడు అయ్యప్ప

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..**



**కుత్బుల్లాపూర్ నవంబర్16(తరంగాలు):** గాజుల రామారం 125 డివిజన్ కైసర్ నగర్ లో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు చేకూరుతాయి. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ ఇబ్రహీం ఖాన్, నాయకులు వహీద్, లింగం, జునాయిధ్, సయ్యద్ ఆసిఫ్, ప్రసాద్, ఎర్ర సాయి కిరణ్, కార్యక్రమ నిర్వాహకులు మద్దెల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే ప్రొ ఫార్మాలను భద్రంగా ఉంచాలి

**కలెక్టర్ గౌతమ్**



**మేడ్చల్ మల్కాజ్ గిరి, నవంబర్16(తరంగాలు):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతిరోజు ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను ట్రంకు పెట్టెలలో పెట్టి గ్రామ పంచాయతీ/మండల కార్యాలయాలలో భద్రపరచాలని, ప్రొఫార్మల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించేది లేదని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు ఎంపిడిఓలను ఆదేశించారు. శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మేడ్చెల్ మండలంలోని రాజబొల్లారం, పూడురులలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఏరోజుకారోజు ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను ఎన్యుమరేటర్ల వారిగా ట్రంకు పెట్టెలలో పెట్టి గ్రామపంచాయతీ/మండల కార్యాలయాలలో భద్రపరచాలని అన్నారు. ప్రొఫార్మల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేసారు. ఎన్యుమరేటర్ల నమోదు ప్రక్రియ పూర్తైన వెంటనే ఆపరేటర్ల ద్వారా కంప్యూటర్లలో అప్ లోడ్ చేయించాలని ఎంపిడిఓలకు సూచించారు. ఎన్యుమరేటర్లు దగ్గరుండి ఆపరేటర్ల ద్వారా తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ఆప్ లోడ్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రొఫార్మాల నమోదులో ఏలాంటి తప్పులు జరుగకుండా చూసుకోవాలని, ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను సూపర్ వైజర్లు, నోడల్ అధికారులు తప్పకుండా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చెల్ తహాసీల్దారు శైలజ, ఎంపిడిఓ, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 3 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**శేరిలింగంపల్లి నవంబర్16(తరంగాలు):** ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని పీజేర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను రూ.1 కోటి రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్ సుందరికారణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ప్రహరిగోడ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు కూడా మొదలుపెడతారని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, భాస్కర్, మల్లేష్, యాదగిరి, అగ్రవాసు, ఫారూఖ్, ఖలీమ్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, బాబు నాయక్, నాగరాజు, సాయి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**-గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**




**శేరిలింగంపల్లి నవంబర్16(తరంగాలు):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 16 నుండి రేపు 17వ తేదీ వరకు నిర్వహించునున్న 38వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ క్యోరుజి & 13వ పూమ్సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024 కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివ సేన రెడ్డి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తైక్వాండో, కరాటే, కుంఫు,లాంటి క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు పిల్లల్లో మానసిక స్థైర్యాన్ని, అలాగే స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంచుతాయని అన్నారు. ముఖ్యంగా ఆడ పిల్లల తలిదండ్రులు ఇలాంటి క్రీడలు నేర్చుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు .పాల్గొన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# నాగ చైతన్యతో మరోసారి జత కట్టనున్న బుట్టబొమ్మ..!

స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. గతేడాది కస్టడీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చైతూ భారీ డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఇక ప్రస్తుతం అతడి ఆశలన్ని తండేల్ చిత్రంపైనే ఉన్నాయి. కార్తికేయ 2 ఫేం చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం నాగ చైతన్య విరుపాక్ష దర్శకుడితో ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే.సాయి ధరమ్ తేజ్‌కి విరుపాక్ష లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు కార్తీక్ వర్మ దర్శకత్వంలో చైతూ ఓ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్డేను తీసుకోనున్నారని టాక్ నడుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే దాదాపు 10 ఏండ్ల తర్వాత వీరిద్దరి మళ్లి కలిసి నటించనున్నారు. ఇంతకుముందు వీరిద్దరు కలిసి 'ఒక లైలా కోసం' అనే సినిమా చేశారు. 2014లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి హిట్ అందుక



# నవ్వుతో హద్దులు చెరిపేయ్యాలి...

పుష్ప 2'లో ఐటమ్ సాంగ్‌కి శ్రీలీల 5కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నదని ఫిల్మ్ వర్గాల్లో టాక్. ఆమె డ్యాన్సింగ్ టాలెంట్‌కి అదేం పెద్ద ఎక్కువ కాదని శ్రీలీల అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే.. 'ది వైల్డ్ చైల్డ్' పేరుతో శ్రీలీల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోషూట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నది. ఇది కేవలం ముఖ హావభావాలకు సంబంధించిన ఫొటోషూట్ కావడం విశేషం. ఈ ఫొటోషూట్‌లో శ్రీలీల తన అందమైన కళ్లను, అంతకంటే అందమైన తన నవ్వునూ ఎలివేట్ చేస్తూ తెగ సందడి చేసింది. 'అందంగా నవ్వాలి.. హద్దులు చెరిపేయాలి.. వాలుగా చూడాలి.. కవ్వింతగా కనుసైగ చేయాలి..' ఇలా కొటేషన్స్ ఇస్తూ.. దానికి తగ్గట్టు క్లోజ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శ్రీలీల కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు. ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. ఆమె ఐటమ్ నంబర్ చేసిన 'పుష్ప 2' వచ్చే నెల 5న విడుదల కానుంది. అదే నెల 25న క్రిస్మస్ కానుకగా నితిన్ 'రాబిన్‌హుడ్'తో ప్రేక్షకులను పలకరించనుంది శ్రీలీల. ఇక రవితేజ 'మాస్ జాతర' ఎలాగూ ఉంది. పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో కూడా శ్రీలీలే వన్ ఆఫ్ ది హీరోయిన్. వీటితోపాటు తమిళ్‌లో కూడా ఓ సినిమా చేస్తున్నదని సమాచారం.




# యానిమల్‌ను బీట్ చేయనున్న పుష్ప-2

మరో 19 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటిస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 05 విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అయ్యాయి. రేపు బీహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో పుష్ప 2 ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పుష్ప రన్ టైం దాదాపు 3 గంటల కంటే ఎక్కువ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే దీనికి ఇంకా రెండు పాటలతో పాటు ప్యాచ్ వర్క్ యాడ్ చేయాల్సిఉందట. ఇవి కూడా జోడిస్తే.. రన్ టైం 3.40 గంటల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఈ మధ్య వచ్చిన సినిమాలలో ఇదే అత్యధిక రన్‌టైంతో వచ్చిన సినిమాగా రికార్డులకెక్కుతుంది. ఎందుకంటే ఇంతకుముందు వచ్చిన సందీప్ రెడ్డి వంగా యానిమల్ చిత్రం 3:21 గంటల రన్ టైంతో వచ్చింది.

# ఆఫర్ ఇస్తానంటే.. వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..?

కావ్యా థాపర్

టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**